
జాతీయ తెలుగు దినపత్రిక

# ప్రజా జ్యోతి

ప్రతిఅక్షరం - ప్రజల కోసం

ఖమ్మం

సోమవారం 25 నవంబర్ 2024

## స్థానిక సంస్థల ఎన్నికలకు గెలుపే లక్ష్యంగా పనిచేయండి



# పిల్లలు చూస్తున్నారు జాగ్రత్త

పిల్లల ముందు అలాంటి పనులు చేస్తున్నారా?

వాళ్లు అన్నీ గమనిస్తున్నారు జాగ్రత్త!

చిన్నారుల ప్రవర్తనపై తల్లిదండ్రుల ప్రభావం

పరిశోధనలు తేల్చి చెబుతున్న వాస్తవం







'మా పిల్లలు మాట వినడం లేదు. ఎవరితో మాట్లాడటం లేదు. లేనిపోని అలవాట్లు నేర్చుకుంటున్నారు.' అంటూ పలువురు తల్లిదండ్రులు ఈ మధ్య ఆసుపత్రికి వస్తున్నారు. ఇటీవల ఉమ్మడి మహబూబ్?నగర్? జిల్లాకు చెందిన ఓ బాలిక, తల్లిదండ్రులు సెల్‌ఫోన్ అడిగితే ఇవ్వలేదని భవనంపై నుంచి దూకి ఆత్మహత్య చేసుకుంది. నాగర్‌కర్నూల్ జిల్లాలో ఓ తండ్రి ఇంట్లోనే మద్యం, సిగరెట్ తాగేవాడు. దీనిని రోజూ చూసిన తొమ్మిదో తరగతి బాలుడు తానూ తాగడం మొదలుపెట్టాడు. ఏమీ తెలియని పసివాడు పది మందిలోనైనా కన్నతల్లిని గుర్తిస్తాడు. తల్లిదండ్రుల - మిగతా3లో

# సర్వే డేటా ఎంట్రీ కీలకం



రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి, ఆర్థిక, ఇంధన శాఖల మంత్రివర్యులు భట్టి విక్రమార్క మల్లు

డోర్ లాక్, వలస వెళ్ళిన వారి వివరాలు ఫోన్ కాల్ ద్వారా సేకరించాలి

సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వేపై జిల్లా కలెక్టర్ లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించిన రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి

2

# యాచకులకు దానం చేస్తే దేవుళ్లకు చేసినట్లే





ఆకలి కోసం అలమటించే పేదలకు, యాచకులకు దానం చేస్తే దేవుళ్లకు చేసినట్లేనని ఖమ్మం జిల్లా తల్లాడ మండలం మంగాపురం అడ్డరోడ్డులోని ఆంటోనీ స్టూడియో అధినేత పెరుగు ప్రసాద్ యాదవ్ అన్నారు. ప్రతివారం అన్నదానంలో భాగంగా శనివారం రాత్రి జిల్లాలో రోడ్ల వెంట, దేవాలయాల వద్ద ఉన్న యాచకులకు ఆయన భోజనం ప్యాకెట్, వాటర్ బాటిల్లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన విలేకరులతో మాట్లాడుతూ ఈ అన్నదాన కార్యక్రమం నిర్విరామంగా కొనసాగుతుందని వెల్లడించారు.

## నిర్భయంగా అబద్ధాలు మాట్లాడే సీఎం రేవంత్‌కు డబుల్ పీహెచ్‌డీ ఇవ్వాలి.. హరీశ్‌రావు సెటైర్లు



అబద్ధాలు ప్రచారం చేయడంలో సీఎం రేవంత్ రెడ్డికి డబుల్ పీహెచ్‌డీ ఇవ్వొచ్చని మాజీ మంత్రి హరీశ్‌రావు అన్నారు. పట్టపగలే నిర్భయంగా గోబెల్స్ ప్రచారం చేస్తుంటాడని విమర్శించారు. హుజూరాబాద్ నియోజకవర్గంలో హరీశ్‌రావు మీడియాతో మాట్లాడుతూ.. కర్ణాటక, తెలంగాణలో గ్యారెంటీల పేరుతో కాంగ్రెస్ నాయకులు మోసం చేశారని అన్నారు. మహారాష్ట్రలోనూ గ్యారెంటీ పేరుతో మోసం చేయబోయారని తెలిపారు. అక్కడకు వెళ్లి మహిళలకు 3 వేలు, రైతులకు రుణమాఫీ చేస్తామని హామీలు గుప్పించారని పేర్కొన్నారు. తెలంగాణ నుంచి సీఎం, మంత్రులు వెళ్లి ప్రచారం చేశారని చెప్పారు. కానీ వీరిని చూడగానే తెలంగాణలో చేసిన మోసాన్ని గుర్తించారని.. అందుకే తగిన బుద్ధి చెప్పారని అన్నారు. నూటొక్క దేవుళ్ల మీద ఒట్లు పెట్టి సీఎం రేవంత్ రెడ్డి మోసం చేశారని హరీశ్‌రావు విమర్శించారు. మహిళలకు 2500, ఫించన్, భరోసా బోనస్, తులం బంగారం ఇవ్వలేదని అన్నారు. మహారాష్ట్రలో కాంగ్రెస్ పార్టీకి గుణపాఠం చెప్పారు. రేవంత్, కాంగ్రెస్ నాయకులు బుద్ధి తెచ్చుకోవాలని సూచించారు. ఓటమి తర్వాత అయినా బుద్ధి తెచ్చుకొని, వంద రోజుల్లో చేస్తామన్న హామీలు అమలు చేయాలని డిమాండ్ చేశారు. రాష్ట్రంలో ప్రజాస్వామ్యం ఖూనీ అయ్యిందని విమర్శించారు. దళిత బంధు పథకాన్ని హుజూరాబాద్‌లో కేసీఆర్ ప్రారంభించారని కేసీఆర్ గుర్తుచేశారు. 18,500 కుటుంబాలకు కేసీఆర్ దళిత బంధు ఇచ్చారని తెలిపారు. రెండో విడత డబ్బులు ఇవ్వడం లేదని ప్రశ్నిస్తే ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డి మీద అరాచకానికి పాల్పడ్డారని తెలిపారు. కొత్త పథకాలు దేవుడెరుగు. మేము ఇచ్చినవి ఇవ్వడం లేదని మండిపడ్డారు. ఆర్థిక మంత్రిగా, ఉప ముఖ్యమంత్రిగా ఉండి దళితులకు ఏదైనా మేలు చేశారా అని భట్టి విక్రమార్కను ప్రశ్నించారు. ఇప్పటికే విడుదలైన దళిత బంధు పథకం డబ్బులను వెంటనే ఇవ్వాలని డిమాండ్ చేశారు. కొడంగల్‌లో ఏర్పాటు చేసేది ఫార్మా సిటీ కాదు.. ఇండస్ట్రియల్ కారిడార్ అని సీఎం రేవంత్ రెడ్డి మాట మార్చడంపై హరీశ్‌రావు మండిపడ్డారు. అబద్ధాలు చెప్పడానికి సిగ్గుండాలని అన్నారు. జూలై 19వ తేదీన ఇచ్చిన గెజిట్‌లో ఫార్మా సిటీ అని పేర్కొన్నారని తెలిపారు. ఆ గెజిట్‌ను వాపసు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ముందు ప్రజల దగ్గరకు వెళ్లి మాట్లాడాలని.. సమస్య పరిష్కరించాలని సూచించారు. పచ్చటి పొలాలను తొండలు పెట్టని జాగ అంటున్నారని మండిపడ్డారు. అబద్ధాలు మాట్లాడటంలో రేవంత్ రెడ్డికి డాక్టరేట్ ఇవ్వాలని అన్నారు. మహారాష్ట్ర ఎన్నికల్లో సీఎం రేవంత్ రెడ్డి, మంత్రులు ప్రచారం చేసిన దగ్గర కాంగ్రెస్ పార్టీ ఓడిపోయిందని హరీశ్‌రావు తెలిపారు. తెలంగాణలో మోసం చేసింది చాలదని.. మా వద్దకు వచ్చారని మహారాష్ట్ర ప్రజలు తిప్పికొట్టారని అన్నారు. మాటలు, మూటలు కట్టుడు బంద్ చేసి, గ్యారెంటీలు అమలు చేయాలని డిమాండ్ చేశారు. చంద్రబాబు లెక్క పాత బకాయిలు కలుపుకొని ఇవ్వాలని డిమాండ్ చేశారు. అక్రమ అరెస్టులు, కేసులను హరీశ్‌రావు తీవ్రంగా ఖండించారు. వెంటనే దళిత బంధు డబ్బులు ఇవ్వాలని డిమాండ్ చేశారు. దీనిగురించి దళితుల పక్షాన అసెంబ్లీలో పోరాటం చేస్తామని స్పష్టం చేశారు.

## పిల్లలు చూస్తున్నారు జాగ్రత్త

-మొదటిపేజీ తరువాయి

స్పందనలే ఎదిగే పిల్లలపై ప్రభావం చూపుతాయని పరిశోధనలు తెలుపుతున్నాయి. సర్దుబాటు చేసుకోలేక చీటికి మాటికీ భార్యాభర్తల మధ్య చోటుచేసుకుంటున్న వాగ్వాదాల సంఘర్షణలో క్రమశిక్షణ కలిగిన పిల్లలను మనం ఊహించలేం. తల్లిదండ్రులనే ఎప్పుడూ గమనించే చిన్నారులు, ఉత్తమ పౌరులుగా తయారు కావడం లేదంటే అందుకు కారణం తల్లిదండ్రులే. ఆత్మావై పుత్రనామాసి అంటున్న వేద ఘోష మన చెవికెక్కేదెన్నడు? పిల్లల ముందు ఇలా చేయకండి : పిల్లల ముందు గొడవలు పడటం, కొట్టుకోవడం, తిట్టుకోవడం చేయవద్దు. గట్టిగా మాట్లాడటం కూడా చేయకూడదు. ఎందుకంటే ఇంట్లోని వాతావరణం ప్రశాంతంగా ఉండి ప్రేమలు ఉంటే మంచి పిల్లలు రూపుదిద్దుకోవడాన్ని మనం చూడవచ్చు. అమ్మా నాన్నలు ప్రేమగా ఉన్నారా? ఎవరు ఎక్కువ ప్రేమ చూపిస్తున్నారనే విషయాలు చిట్టి బుర్ర గుర్తు పెట్టుకుంటుంది. ఏదైనా తేడా అనిపిస్తే పిల్లల మానసిక స్థితిపై ప్రభావం చూపుతాయి. కొందరు తల్లిదండ్రులు తమ బిడ్డ ప్రత్యేకం, టాలెంట్ అని చెప్పుకోవడానికి ఇష్టపడతారు. కానీ పిల్లలను స్పెషల్?గా చూడటం కాదు. వాళ్లు సెక్యూర్‌గా ఫీలవ్వాలి. ఇతరుల ముందు గొప్పగా వారి విజయాల గురించి చెప్తారు. దాంతో పిల్లలు ఒకలాంటి అభద్రతా భావంలోకి వెళ్లిపోతారు. ఈ విజయాలు సాధించకపోతే అమ్మానాన్నలు అసహ్యించుకుంటారనే దిగులు పడతారు. పిల్లల గెలుపును కాకుండా, వారు చూపే చొరవను ప్రశంసిస్తే బాగుంటుంది.

**పరిశోధనలు ఏం చెబుతున్నాయంటే? :**

రెండేళ్ల వరకు పిల్లలకు ఏ తెర చూపించవద్దని, ఇది పిల్లలు నేర్చుకునే సామర్థ్యాన్ని దెబ్బ తీస్తుందని అమెరికన్ అకాడమీ ఆఫ్ పీడియాట్రిక్స్ సర్వే చెబుతోంది.

2018లో హెల్త్ సర్వీసెస్‌కు చెందిన సిగ్నా అనే కంపెనీ 20 వేల మందితో జరిపిన అధ్యయనంలో అత్యధిక శాతం విద్యార్థులు 'లోన్లీగా ఫీల్ అవుతున్నారట. ఇందుకు వారు చిన్నతనంలో ఒంటరిగా పెరగడమే కారణమని చెబుతున్నారు.

మూడేళ్లలోపు పిల్లలతో తల్లిదండ్రులు ఏం మాట్లాడతారు? ఎలా మాట్లాడతారు? ఎంత సేపు మాట్లాడతారు? వారితో నడుచుకునే పద్ధతి ఎలా ఉంది? అనే విషయాలు పిల్లల మీద జీవితకాలం ప్రభావం చూపుతాయని అమెరికా జరిపిన ఓ పరిశోధనలో వెల్లడైంది.

తల్లిదండ్రులే రోల్ మోడల్ : పిల్లలకు తల్లిదండ్రులు రోల్ మోడల్‌గా ఉండాలి. పిల్లలకు ఏం కావాలో తెలుసుకోవాలి. వారిని అర్థం చేసుకొని ఏ విషయాన్ని అయినా సున్నితంగా చెప్పి మార్పు తీసుకురావాలి. వారితో ఎక్కువ సమయం గడపడంతో పాటు, వారి ఇష్టాలు ఏంటో తెలుసుకోవాలి. వారికి బాధ్యతను అలవాటు చేయాలి.

# దీక్షా దివస్.. 29న నిమ్స్ హాస్పిటల్‌లో అన్నదానం




**హైదరాబాద్ :** ఈ నెల 29న దీక్షా దివస్ కార్యక్రమాన్ని తెలంగాణ వ్యాప్తంగా ఘనంగా నిర్వహిస్తామని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పేర్కొన్నారు. నవంబర్ 29, 2009 న కేసీఆర్ చేపట్టిన నిరాహార దీక్ష తెలంగాణ ఉద్యమాన్ని మలుపు తిప్పిన రోజని మన అందరికీ తెలుసు అని కేటీఆర్ తెలిపారు. మలిదశ తెలంగాణ ఉద్యమంలో నిమ్స్ హాస్పిటల్ పాత్ర కూడా ఎంతో ఘనమైనది. నాడు కేసీఆర్ ఆరోగ్య పరిస్థితి విషమించడంతో నిమ్స్‌కు తరలించడంతో.. నిమ్స్ కదన రంగంగా మారిపోయిన పరిస్థితి. మలిదశ ఉద్యమానికి కేంద్ర బిందువుగా మారిన పరిస్థితి. కాబట్టి నవంబర్ 29న నిమ్స్ హాస్పిటల్‌లో అన్నదానం కార్యక్రమం నిర్వహిస్తామని కేటీఆర్ తెలిపారు. దీక్షా దివస్‌తో పాటు తెలంగాణ తల్లి విగ్రహ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని గులాబీ కుటుంబ సభ్యులకు పిలుపునిస్తున్నాను. ఆనాటి కార్యక్రమాలు, ఉద్యమ జ్ఞాపకాలను మళ్లీ గుర్తు తెచ్చే విధంగా మీడియా కూడా సహకరించాలని విజ్ఞప్తి చేస్తున్నాం. కేసీఆర్ తెలంగాణ సమాజాన్ని ఐక్యం చేసిన సందర్భాన్ని గుర్తు చేసుకుంటూ ఉద్యమ స్ఫూర్తిని ప్రజల్లో మళ్లీ రగిలించే విధంగా ఈ కార్యక్రమాన్ని చేపడుతున్నాం. ఈ దుర్మార్గ కాంగ్రెస్, బీజేపీలకు బుద్ధి చెప్పాలనే సంకల్పంతోనే ఈ దీక్షా దివస్ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నాం అని కేటీఆర్ స్పష్టం చేశారు.

**కాంగ్రెస్ కబంధ హస్తాల నుంచి తెలంగాణను కాపాడుకుందాం.. కేటీఆర్ పిలుపు**

కాంగ్రెస్ కబంధహస్తాల నుండి నాలుగు కోట్ల తెలంగాణ ప్రజలను కాపాడుకోవాలని మరో సంకల్ప దీక్ష చేపట్టాల్సిన తరుణం ఆసన్నమైంది అని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పేర్కొన్నారు. తెలంగాణకు స్వీయ రాజకీయ అస్తిత్వమే శ్రీరామరక్ష అని ప్రొఫెసర్ జయశంకర్ చెప్పిన మాటలను కేటీఆర్ గుర్తు చేశారు. తెలంగాణ భవన్‌లో కేటీఆర్ మీడియాతో మాట్లాడారు. సమైక్య రాష్ట్రంలో అప్పటి కాంగ్రెస్ పాలనలో ప్రతి వర్గం, ప్రతి మనిషి బతుకు ఛిద్రమైన పరిస్థితి. మళ్లీ ఇవాళ ఆ పరిస్థితులు తిరిగి కనబడుతున్నాయి. అదే నిర్బంధం, అదే అణిచివేత, అవే దుర్భర పరిస్థితులు, ఆందోళనకరమైన పరిస్థితి కనబడుతుంది. నాడు ఢిల్లీ మెడలు వంచి తెలంగాణ సాధించిన కేసీఆర్ స్ఫూర్తితో నేడు మళ్లీ రెండు ఢిల్లీ పార్టీ మెడలు వంచాల్సిన పరిస్థితి ఏర్పడింది. కాంగ్రెస్‌కు అధికారం ఇస్తే తిరిగి తెలంగాణలో బతుకు అంధకారమైందని రైతులు, ఆటో కార్మికులు, నిర్మాణ రంగంలో ఉండే కూలీలు అట్టడుగు స్థాయి నుంచి సంపన్న వర్గాల వరకు అందరూ బాధపడుతున్నారు అని కేటీఆర్ తెలిపారు. ఈ దీక్షా దివస్ నుంచి స్ఫూర్తి పొంది.. తన సంకల్ప బలంతో అందర్నీ మెప్పించి ఒప్పించి ముందుకు పోయాడు కేసీఆర్. అదే విధంగా కాంగ్రెస్ కబంధ హస్తాల నుంచి నాలుగు కోట్ల తెలంగాణ ప్రజలను కాపాడుకునేందుకు మరో సంకల్ప దీక్ష కూడా చేపట్టాల్సిన తరుణం ఆసన్నమైంది. ఆనాడైనా, ఏనాడైనా, ఈనాడైనా తెలంగాణకు స్వీయ రాజకీయ అస్తిత్వమే శ్రీరామరక్ష అని జయశంకర్ సార్ చెప్పేవారు. కేసీఆర నాయకత్వాన్ని ప్రజలు కోరుకుంటున్నారు. దాని కోసం పార్టీ శ్రేణులు కలిసికట్టుగా ముందుకు పోవాలని కేటీఆర్ పిలుపునిచ్చారు.

# నగరంలో 49 డివిజన్లో తెలుగుదేశం పార్టీ సభ్యత్వ నమోదు



ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి

ఆదివారం ఖమ్మం నగరంలోని 49 డివిజన్ లో తెలుగుదేశం పార్టీ సభ్యత నమోదు కార్యక్రమంలో భాగంగా అక్కడ ఏర్పాటు చేసిన శిబిరాన్ని తెలుగుదేశం పార్టీ రాష్ట్ర నాయకులు కూరపాటి వెంకటేశ్వర్లు సందర్శించి డివిజన్లోని ప్రతి అభిమాని ఈ సభ్యత్వ నమోదు కార్యక్రమ చేయించుకోవాలని తద్వారా రెండు సంవత్సరాల పాటు వంద రూపాయలతో ప్రమాదవశాత్తు మరణం సంభవిస్తే 5 లక్షల రూపాయల ప్రమాద బీమా వర్తిస్తుందని తెలిపారు ఈ కార్యక్రమంలో ఖమ్మం నియోజకవర్గం అడహకు కమిటీ సభ్యులు వడ్డె%శి%.విజయ్ పార్లమెంటు నాయకులు గుత్తా సీతయ్య డివిజన్ నాయకులు మునగపాటి సంపత్,బాలకృష్ణ తదితర కార్యకర్తలు నాయకులు పాల్గొన్నారు

# లడక్ బజార్ అయ్యప్ప భక్త బృందం శబరిమల యాత్ర



మధిర ఆర్సి ప్రజా జ్యోతి

వైభవంగా అయ్యప్పలు ఇరుముడి కార్యక్రమం 41 రోజులు దీక్షలు చేపట్టిన మాలదారులు శబరిమలైలోని శ్రీ అయ్యప్ప స్వామి సన్నిధానమునకు వెళ్ళుటకు ఆదివారం స్థానిక లడక్ బజారులోని శ్రీ అయ్యప్ప స్వామి ఆలయం నందు అత్యంత వైభవముగా ఇరుముడి కార్యక్రమం నిర్వహించారు. లడక్ బజార్ అయ్యప్ప భక్త బృందం నేతృత్వంలో చెరుపల్లి శ్రీధర్ గురుస్వామి ఆధ్వర్యంలో నిర్వహించబడిన ఇరుముడి కార్యక్రమంలో అత్యధిక సంఖ్యలో భక్తులు పాల్గొని అయ్యప్పస్వామి దీక్షాపరులకు పూలమాలలు సమర్పించి తీర్థ ప్రసాదాలు స్వీకరించారు. శబరిమలై బయలుదేరిన అయ్యప్ప మాలదారుల ఇరుముడి కార్యక్రమంలో బంధుమిత్రులతో ఆలయ ప్రాంగణం కోలాహలంగా మారింది. అయ్యప్ప ఆలయంలో ఇరుముడి కట్టుకొని శబరిమలైలోని అయ్యప్ప స్వామి దర్శనం చేసుకునేందుకు దేవాలయం వద్ద నుండి బయలుదేరిన అయ్యప్పలు రైల్వే స్టేషన్ వరకు తాళాలతో భారీ ఎత్తున ఊరేగింపు నిర్వహించారు.

# స్థానిక సంస్థల ఎన్నికలకు గెలుపే లక్ష్యంగా పనిచేయండి

-కలిసికట్టుగా ఉండండి... విజయం సాధించండి.
-ముఖ్య కార్యకర్తలు సమావేశంలో మట్టా.



సత్తుపల్లి నవంబర్24 ప్రజా జ్యోతి.

స్థానిక సంస్థల ఎన్నికలకు గెలుపే లక్ష్యంగా పనిచేయాలని,రాష్ట్ర సీనియర్ కాంగ్రెస్ నాయకులు డాక్టర్ మట్టా దయానంద్ విజయకుమార్ అన్నారు. శనివారం రాత్రి కాంగ్రెస్ కార్యాలయంలో వేంసూర్ మండల ముఖ్య కార్యకర్తలతో ఆయన సమావేశమయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామాల్లో పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. అందరూ కలిసికట్టుగా ఉండి, విజయాన్ని సాధించాలని, గ్రామాల్లో అభివృద్ధి ఏమైనా లోటు పాట్లు లేకుండా చూడాలన్నారు. సమస్యలు లేకుండా అభివృద్ధికి ఆటంకం కలక్కుండా చూడాలని,మంత్రుల అండదండలు ఉన్నాయని, ఎక్కడ రాజీ పడకుండా, స్థానిక సంస్థ ఎన్నికలు ఎప్పుడు వచ్చినా గెలుపు మనదే కావాలని,ముఖ్య అనుచరులకు సూచించారు. మండలాల్లో గ్రామాల్లో ప్రజలకు ఎటువంటి ఇబ్బంది ఉన్న గ్రామ నాయకులు అయినా కలవండి,లేదంటే నేరుగా నాతోనైనా చెప్పండి అన్నారు. లక్ష్యం స్థానిక ఎన్నికలు నిలబడ్డ వ్యక్తి కచ్చితంగా గెలిచి తీరాల్సిందే,అనేవిధంగా మీ పనులు సాగించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ మార్కెట్ చైర్మన్ దోమ ఆనంద్ బాబు, మండల పార్టీ అధ్యక్షులు కాసర్ల చంద్రశేఖర్ రెడ్డి, సోమిరెడ్డి,గడిపర్తి శ్రీనివాసరావు,కుక్క పల్లి శ్రీను,ఫైజుద్దీన్,అట్లూరి సత్యనారాయణరెడ్డి, ఫక్రుద్దీన్,రాఘవరెడ్డి,వేము రమేష్,వెంకటేశ్వరరావు తదితరులు ఉన్నారు.

# సర్వే డేటా ఎంట్రీ కీలకం

- రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి, ఆర్థిక, ఇంధన శాఖల మంత్రివర్యులు భట్టి విక్రమార్క మల్లు
-డోర్ లాక్, వలస వెళ్ళిన వారి వివరాలు ఫోన్ కాల్ ద్వారా సేకరించాలి
-సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వేపై జిల్లా కలెక్టర్ లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించిన రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి



ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి

సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే చివరి దశకు చేరుకున్నదని, సర్వే డేటా ఎంట్రీ చాలా కీలకమైందని, ఎలాంటి పొరపాట్లకు ఆస్కారం ఇవ్వవద్దని రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి, ఆర్థిక, ఇంధన శాఖల మంత్రివర్యులు భట్టి విక్రమార్క మల్లు అన్నారు. ఆదివారం ఉదయం రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి, జార?ండ్ రాజధాని రాంచి నుంచి సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వేపై జిల్లా కలెక్టర్ లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ లో ఖమ్మం జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ క్యాంప్ కార్యాలయం నుండి పాల్గొన్నారు. ఈ సందర్భంగా రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మాట్లాడుతూ, సర్వే డేటా ఎంట్రీలో నాణ్యత చాలా ముఖ్యమైందని, ప్రభుత్వం ఈ అంశంపై దృష్టి కేంద్రీకరించిందని తెలిపారు. సర్వే దశలో పట్టణ ప్రాంతాల్లో డోర్ లాక్, ఇంటి వద్ద అందుబాటులో లేకపోవడం వంటి కొన్ని సమస్యలు తలెత్తాయి కాబట్టి వారికి ఫోన్ చేసి అందుబాటులో ఉండమని కోరి, సర్వే గురించి తెలియజేయడం ద్వారా ఆ వివరాలను నమోదు చేసుకోవాలని ఆదేశించారు. గ్రామీణ ప్రాంతాల్లో వలసలు మొదలైన వారి వివరాలను జాగ్రత్తగా నమోదు చేయాలని తెలిపారు. వసతి గృహాలు, రెసిడెన్షియల్ పాఠశాలలో ఫుడ్ పాయిజన్ కేసులు నమోదవుతున్నాయని, పాఠశాలలో ఆహారం, పరిశుభ్రతపై ప్రధానంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, యావత్ క్యాబినెట్ ప్రత్యేక దృష్టి సారించినట్లు, అధికారులు తగు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఫుడ్ పాయిజనింగ్ వంటి సమస్యలు తలెత్తకూడదనే మెస్, కాస్మోటిక్స్ చార్జీలను ప్రభుత్వం పెంచిందని డిప్యూటీ సీఎం తెలిపారు. ఫుడ్ పాయిజన్, అపరిశుభ్రత వంటి అంశాలకు తావు లేకుండా కార్యాచరణ ప్రణాళిక రూపొందించడానికి సంబంధిత అధికారులతో ప్రత్యేక సమావేశం నిర్వహిస్తామని తెలిపారు. వీడియో కాన్ఫరెన్స్ లో పాల్గొన్న జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ మాట్లాడుతూ, ఖమ్మం జిల్లాలో 5 లక్షల 68 వేల 493 ఇండ్లను సర్వే కోసం గుర్తించామని, నవంబర్ 23 నాటికి మొత్తం 4 లక్షల 78 వేల 868 ఇండ్ల సర్వే పూర్తయిందని అన్నారు. అసెంబ్లీ నియోజకవర్గాల వారీగా ఖమ్మంలో 59.50 శాతం, పాలేరు లో 93.64 శాతం, మధిరలో 94.41 శాతం, వైరా లో 96.98 శాతం, సత్తుపల్లి లో 98.09 శాతం,



జిల్లా వ్యాప్తంగా 84.23 శాతం సర్వేపూర్తయిందని కలెక్టర్ తెలిపారు. డేటా ఎంట్రీ చేసేందుకు అవసరమైన ఆపరేటర్లను గుర్తించామని, పక్కాగా డేటా ఎంట్రీ నమోదు చేస్తున్నామని కలెక్టర్ తెలిపారు. జిల్లాలోని రెసిడెన్షియల్ పాఠశాలలు ప్రభుత్వ పాఠశాలలో ఫుడ్ పాయిజన్ వంటి ఘటనలు జరగకుండా జాగ్రత్తలు పాటిస్తున్నామని అన్నారు.

# యాచకులకు దానం చేస్తే దేవుళ్లకు చేసినట్లే





-ప్రార్థించే పెదవుల కన్నా సాయం చేసే చేతులు మిన్న..
- అన్నదానం నిరంతరం కొనసాగుతోంది.. పెరుగు ప్రసాద్..

**తల్లాడ, నవంబర్ 24 (ప్రజా జ్యోతి న్యూస్):**
ఆకలి కోసం అలమటించే పేదలకు, యాచకులకు దానం చేస్తే దేవుళ్లకు చేసినట్లేనని ఖమ్మం జిల్లా తల్లాడ మండలం మంగాపురం అడ్డరోడ్డులోని ఆంటోనీ స్టూడియో అధినేత పెరుగు ప్రసాద్ యాదవ్ అన్నారు. ప్రతివారం అన్నదానంలో భాగంగా శనివారం రాత్రి జిల్లాలో రోడ్ల వెంట, దేవాలయాల వద్ద ఉన్న యాచకులకు ఆయన భోజనం ప్యాకెట్, వాటర్ బాటిల్లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన విలేకరులతో మాట్లాడుతూ ఈ అన్నదాన కార్యక్రమం నిర్విరామంగా కొనసాగుతుందని వెల్లడించారు. సమాజంలో అన్నదానానికి మించిన దానం మరొకటి లేదన్నారు. జిల్లాలో ఎంతోమంది కూడు లేక రోడ్ల వెంట యాచకులుగా జీవిస్తున్నారని, అటువంటివారిని ప్రతి ఒక్కరు ఆదుకోవాలని సూచించారు. ప్రతి శనివారం ఈ కార్యక్రమం చేయటంతో మనస్సు ఎంతో ప్రశాంతంగా గొప్ప అనుభూతి కలుగుతుందని వెల్లడించారు. మనం దానం చేసేటప్పుడు వారి నుంచి



వచ్చే ఆప్యాయత, అనురాగం తన మనసును ఎంతగానో కలచి వేస్తుందన్నారు. తాను సంపాదించిన దాంట్లో కొంత పేదలకు దానం చేస్తానని ఈ సందర్భంగా పెరుగు ప్రసాద్ తెలిపారు.

# పంచ అమృతలతో అభిషేకంలో అయ్యప్ప స్వాములు

**తల్లాడ, నవంబర్ 24 (ప్రజా జ్యోతి న్యూస్):**
తల్లాడ లో శనివారం రాత్రి అయ్యప్ప స్వామి పడిపూజ కార్యక్రమం గనముగా జరిగింది.బొడ్డు. మల్లయ్య గురు స్వామి 18 సార్లు మాల వేసిన సందర్భంగా 18 వ పడి సందర్భంగా ఆ స్వామి అయ్యప్ప పడి పూజ కార్యక్రమంని ఏర్పాటు చేయడం జరిగింది.పడి పూజ కి శర్మ గురుస్వామి చేభజన పాటలతో సభ ప్రంగాణం అంతా మరి మోగింది.శబరిమల వెళ్ళలేని వారికి అయ్యప్ప స్వామి అభిషేకం చేసే కార్యక్రమం శబరిమల ఏలా చేస్తారో ఆ విధంగా కన్నుల పండుగ గా తల్లాడ లో అయ్యప్ప కి అభిషేకం చేసి భక్తులకు చూపించడం జరిగింది. పడి పూజ కార్యక్రమం కి ముందుగా అయ్యప్ప స్వామి ని ముందుగా స్వామి వారిని పల్లకిలో ఊరేగింపు గా మహిళాలు కోలాటం తో స్వామి వారికి స్వాగతం పలుకుతూ గ్రామం అంతా తిరగడం జరిగింది.అర్చకులు మణికంఠ శర్మలి అయ్యప్ప స్వామి పడి పూజ కార్యక్రమం చేయడం జరిగింది.సభ ప్రంగాణం అంతా భారీగా అయ్యప్ప భక్తులతో పడి పూజ జరిగింది.భజన అనంతరం 18 వ పడి నిర్వహి%శీ%చిన బొడ్డు. మల్లయ్య గురు స్వామి ని



స్వాములు,గనముగా సన్మానం చేయడం జరిగింది. తధానంతరం భక్తులకి తీర్ధ ప్రసాదలు ప్రసాద%శీ%,అందజేయడం జరిగింది.ఈ కార్యక్రమం లో గురు స్వాములు ఈలప్రోలు. లాలయ్య, వేమిరెడ్డి. క్రిష్ణ రెడ్డి, పొన్నేం. శ్రీకాంత్, కొమ్మినేని. రామయ్య, భూక్యా. బాలయ్య, బొడ్డు. శ్రీను, సత్యం,బసవయ్య, వెంకట్, దూపాటి.భద్ర రాజు, నరేష్ రాజు, రామక్రిష్ణ,గ్రామ పెద్దలు పెరిక. నాగేశ్వరావు దగ్గుల. శ్రీనివాస రెడ్డి, పాల్గొన్నారు

# రాఘవరావు కుటుంబానికి మంత్రి పొంగులేటి పరామర్శ



**ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి**
తెలంగాణ రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి వ్యక్తిగత సహాయకుడు (పీఏ) కొమరగిరి రాఘవరావు తండ్రి కొమరగిరి రంగారావు ఇటీవల అనారోగ్యంతో బాధపడుతూ చనిపోయారు. ఈ నేపథ్యంలో వారి కుటుంబాన్ని మంత్రి పొంగులేటి పరామర్శించారు. చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఆత్మకు శాంతి కలగాలని దేవున్ని ప్రార్థించారు.

# తెలంగాణ రాష్ట్ర పబ్లిక్ ప్రాసిక్యూటర్ అసోసియేషన్

- కార్యనిర్వాహక సభ్యునిగా ఎన్నికైన జన్ను భద్రయ్య
-అభినందనలు తెలియజేసిన డిప్యూటీ డైరెక్టర్ ఆఫ్ ప్రాసిక్యూషన్, -ఖమ్మం మరియు మిత్రులు



**మధిర ఆర్సి ప్రజా జ్యోతి**
తెలంగాణ పబ్లిక్ ప్రాసెక్యూటీర్ల అసోసియేషన్ తరుపున జరిగిన ఎన్నికల్లో ఉమ్మడి ఖమ్మం జిల్లా నుండి మధిర లో అసిస్టెంట్ పబ్లిక్ ప్రాసిక్యూటర్ గా విధులు నిర్వహిస్తున్న జన్ను భద్రయ్య కార్యనిర్వాహక సభ్యునిగా ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా ఆయనను బి .కృష్ణ మోహన్ (డిప్యూటీ డైరెక్టర్ ఆఫ్ ప్రాసిక్యూషన్ ఖమ్మం), సహచర ప్రాసిక్యూటర్స్, న్యాయవాదులు మరియు మిత్రులు అభినందనలు తెలియజేశారు.

# యాదవ కురుమల ఐక్యత ద్వారానే రాజ్యాధికారం సిద్ధిస్తుంది





-యాదవ వన సమారాధన కార్యక్రమంలో ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య,

- అఖిలభారత యాదవ మహాసభ జిల్లా ప్రధాన కార్యదర్శి అయినవోలు రమేష్ యాదవ్

ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి

యాదవ, కురుమల ఐక్యత ద్వారానే రాజ్యాధికారం సిద్ధిస్తుందని, కాంగ్రెస్ పార్టీకివెన్నుదన్నుగా గొల్ల కురుమలు నిలిచారని,బీర్ల ఐలయ్యకు మంత్రి పదవి, మరియు ఖమ్మం జిల్లా నుండి మేకల మల్లిబాబు యాదవ్ కు కార్పొరేషన్ చైర్మన్ ఇవ్వాలని పలువురు వక్తలు డిమాండ్ చేశారు. మరియు రాబోయే స్థానిక సంస్థలు ఎన్నికలలో గొల్ల కురుమలకు ప్రాతినిధ్యం కల్పించాలని ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య, అఖిలభారత జిల్లా యాదవ మహాసభ గౌరవ అధ్యక్షులు మేకల మల్లిబాబు యాదవ్, జాతీయ ప్రధాన కార్యదర్శి రమేష్ యాదవ్, జిల్లా అధ్యక్షులు చిలకల వెంకట నరసయ్య, యాదవ యువజన అధ్యక్షులు చిత్తారు సింహాద్రి యాదవ్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఆదివారం యాదవ కురుమల వనసమారాధన కార్యక్రమం ఘనంగా జరిగింది. వేలాదిమంది గొల్ల కురుమ సోదర సోదరీమణులు పాల్గొన్న ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న బీర్ల ఐలయ్య మరియు వక్తలు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో అత్యధిక జనాభా గలిగిన గొల్ల కురుమలకు రాజకీయంగా ప్రాతినిధ్యం కలగడం లేదని, ఎంతో ఘన చరిత్ర కలిగిన కురుమ యాదవులను నిర్లక్ష్యం చేస్తే గత ప్రభుత్వానికి జరిగిన గతే పడుతుందని, అతి తక్కువజనాభా కలిగినఅగ్రవర్ణాల వారుపదవులు అనుభవిస్తున్నారని,రాబోయే స్థానిక సంస్థల ఎన్నికలలోతమకు ప్రాతినిధ్యం కలిగించాలనిఈ కార్యక్రమం ద్వారా ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఇతర రాష్ట్రాల్లో యాదవులు దేశ రాజకీయాల్ని ప్రభావితం చేస్తున్నారని ఇక్కడ అంతకంటే ఎక్కువ జనాభా ఉన్నప్పటికీ మనం ప్రభావితం చేయలేకపోతున్నామని. ఆవేదన వ్యక్తం చేశారు. ప్రతి ఒక్క గొల్ల కురుమ పార్టీలకతీతంగా, రాజకీయాలకితీతంగా ఐక్యంగా ఉండి మన హక్కులను సాధించుకోవాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో కొమురెల్లి మల్లన్న దేవస్థానం మాజీ చైర్మన్ సంపత్,సంగె%శీ% రెడ్డి సుందర్ రాజు,గొర్ల యశ్వంత్ యాదవ్, పుచ్చకాయల వీరభద్రం దుబాకుల శ్రీనివాస్,దుబాకుల వెంకటేశ్వర్లు, లోడిగ వెంకన్న, గంగదేవుల లోకేష్,వాక దాని పుల్లారావు, పుచ్చకాయల వెంకటేశ్వర్లు, తెల్లబోయిన రమణ, బమ్మిడి శ్రీనివాస్, బండారు ప్రభాకర్, సత్తి వెంకన్న, పొదిల సతీష్,కనక బండి విజయలక్ష్మి, ఎనుముల రుక్మిణి,కృష్ణవేణి, గుమ్మ సైదులు మరియు తదితరులు ముఖ్యులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షునిగా గాదె చెన్నారావు

-ఎంఎల్ఏ ,జిల్లా అధ్యక్షునికి కృతజ్ఞతలు తెలిపిన చెన్నారావు.



సత్తుపల్లి నవంబర్24 ప్రజా జ్యోతి.

సత్తుపల్లి పట్టణ కాంగ్రెస్ అధ్యక్షునిగా గాదె చెన్నారావు ను ఎంపిక చేశారు. ఆదివారం జిల్లా అధ్యక్షుడు పువాళ్ళ దుర్గాప్రసాద్ అందజేసిన నియామక పత్రాన్ని సత్తుపల్లి శాసన సభ్యురాలు డాక్టర్ మట్టా రాగమయి దయానంద్ చేతుల మీదుగా నియామక పత్రాన్ని తీసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నాపై నమ్మకం ఉంచి,ఇలాంటి పదవి ఇచ్చిన ఎమ్మెల్యేకు,జిల్లా అధ్యక్షునికి కృతజ్ఞతలు తెలిపారు. అందర్నీ ఏకతాటిపై తీసుకొచ్చి, కాంగ్రెస్ పార్టీ అభివృద్ధికి పాటుపడతానని, పార్టీ కోసం పనిచేస్తానని అన్నారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ మార్కెట్ చైర్మన్ దోమ ఆనంద్ బాబు, కమల్ పాషా,రఫీ,వంగరి రాకేష్, గోర్లమారి రామ్మోహన్ రెడ్డి,మట్టా చెన్నారావు, మానుకోట ప్రసాద్, యూనిస్, కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## సిపిఐఎం 13వ డివిజన్ మహాసభను జయప్రదం చేయాలి

-ప్రజా పోరాటాల ప్రణాళిక రూపొందిద్దాం

-సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు: చలమాల విఠ్ఠలావు



పెనుబల్లి, నవంబర్ 24, (ప్రజాజ్యోతి):

ప్రజా పోరాటాల ప్రణాళిక రూపొందిద్దామని సిపిఐఎం జిల్లా కమిటీ సభ్యులు చలమాల విట్టల్ రావు అన్నారు ఆదివారం పెనుబల్లి మండలంలో సిపిఎం మండల కార్యదర్శి గాయం తిరుపతిరావు అధ్యక్షతన గ్రామాలలో తిరుగుతూ సిపిఎం పార్టీ జెండాలను ఆవిష్కరణ చేస్తూ ప్రతి గ్రామంలో బైక్ ర్యాలీ చేస్తూ ప్రచారం నిర్వహించారు రానున్న మూడు సంవత్సరాల్లో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల ప్రజా వ్యతిరేక నిర్ణయాలపై ప్రజా పోరాటాల ప్రణాళికను రూపొందించాలన్నారు. 26వ తేదీ మంగళవారం పెనుబల్లి మండలంలో సప్తపది ఫంక్షన్ హాల్ లో 13వ డివిజన్ మహాసభ నిర్వహిస్తున్నామన్నారు. బడుగు బలహీన వర్గాల ప్రజా నాయకత్వం వహించే ప్రతినిధులు హాజరై ఈ మహాసభను జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. ఈ సభ బహిరంగ సభకు పోడు సాగుదారులు సానుభూతిపరులు పార్టీ శాఖ కార్యదర్శులు పార్టీ క్రియాశీలక సభ్యులు మండల కమిటీ సభ్యులు విధిగా హాజరు కావాలన్నారు. ఈ మహాసభలో మండల వ్యాప్తంగా ఉన్న ఎన్నో ప్రజా సమస్యల వెలికి తీసి వాటిపై తీర్మానాలు చేసి పోరాటాలు ప్రణాళికను రూపొందించి ప్రజాసంక్షేమానికి పాటుపడాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ సీనియర్ నాయకులు తాండ్ర రాజేశ్వరరావు, పార్టీ మండల కమిటీ సభ్యులు కండే సత్యం, తడికమళ్ళ చిరంజీవి, చెమట విశ్వనాథం, గుడిమెట్ల బాబు, నల్లమల అరుణ ప్రతాప్, చలమాల నరసింహారావు, ఐద్వా మండల కార్యదర్శి మిట్టపల్లి నాగమణి, సభ్యులు పోతిని బూచాలు, మరకాల వెంకటేశ్వరరావు, ఏసు రావు, ఆంజనేయులు, తడికమల్ల ప్రసాదు, రామారావు తదితరులు పాల్గొన్నారు.

## వన సమారాధనలో రామలింగాపురం గ్రామస్తులు.

## ఐక్యతకు మారుపేరు మా రామలింగాపురం. గ్రామస్తులు





కారేపల్లి, నవంబర్ 24, ప్రజా జ్యోతి:

సింగరేణి మండల పరిధిలోని కారేపల్లి క్రాస్ రోడ్(రామలింగాపురం) గ్రామస్తులంత ఆదివారం వన సమారాధనకు వెళ్లారు.ఇల్లెందు- ఖమ్మం ప్రధాన రహదారి పక్కన గల మామిడి తోటలోకి కుల మతాలకతీతంగా తరలివెల్లి రోజంతా ఆనందంగా గడిపారు. ఈ సందర్భంగా మహిళలకు చిన్న పిల్లలకు వేరువేరుగా పలు రకాల ఆటల పోటీలు నిర్వహించారు. యువతి యువకులు చిన్నా పెద్ద తేడా లేకుండా డాన్సులు వేసి సందడి చేశారు.అందులో విజేతలుగా నిలిచిన వారికి సీనియర్ జర్నలిస్టులు ఏపూరి లక్ష్మీనారాయణ,అనంతారపు వెంకటాచారి, పగడాల నాగేశ్వరరావులు బహుమతులు ప్రకటించారు. అదేవిధంగా గ్రామంలోని అంగన్వాడీ కేంద్రంలో ఆయాగా విధులు నిర్వహించి సుమారు మూడున్నర దశాబ్దాల పాటు సేవలు అందించి పదవి విరమణ పొందిన మెట్టల రాములమ్మను గ్రామస్తులంతా కలిసి ఘనంగా సన్మానించారు.అనంతరం గ్రామంలో ఇటీవల మృతి చెందిన చింత లక్ష్మి ఆత్మ శాంతికై రెండు నిమిషాల పాటు మౌనం పాటించారు. ఈ కార్యక్రమంలో నిర్వహణ కమిటీ సభ్యులతో పాటు గ్రామ పెద్దలు, గ్రామస్తులు,మహిళలు గ్రామపంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.

# నిధులు మంజూరు చేయాలని ఎంపీ కి వినతి

## -కాంగ్రెస్ నాయకులు ఇమ్మడి.



కారేపల్లి. నవంబర్ 24, ప్రజా జ్యోతి:
సింగరేణి మండలంలో వివిధ అభివృద్ధి పనులకు నిధులు మంజూరు చేయాలని ఖమ్మం ఎంపీ రఘు రామ్ రెడ్డికి సింగరేణి మండల కాంగ్రెస్ నాయకులు ఇమ్మడి తిరుపతిరావు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఇమ్మడి తిరుపతిరావు మాట్లాడుతూ ఖమ్మం ఎంపీ క్యాంప్ కార్యాలయంలో ఆదివారం మండల కాంగ్రెస్ నాయకులతో కలిసి మండలం లో అభివృద్ధి పనులకు సంబంధించి ఎంపీ కి వివరించాము .

కారేపల్లి గ్రామానికి సింగరేణి కోల్ మైన్స్ ద్వారా సి.యస్. అర్ నిధులతో అభివృద్ధి చేయడానికి సంబంధిత అధికారులతో మాట్లాడి నిధులు వచ్చే విధంగా చెయ్యాలని ఎంపీని కోరగ వెంటనే స్పందించిన ఎంపీ సింగరేణి కంపెనీ సిఎండి బలరాం నాయక్ తో మాట్లాడారు. అదేవిధంగా కారేపల్లి రైల్వే స్టేషన్ లో ట్రైన్స్ కొన్ని ఆగడం లేదు తెలపగా రైల్వే జనరల్ మేనేజర్ కు లెటర్ పెడతానని తెలిపారు. ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను గ్రామాల్లో విస్తృతంగా ప్రచారం చేయాలని కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి అందరూ కృషి చెయ్యాలని ఎంపీ నేతలకు సూచించారు అని పేర్కొన్నారు. ఎంపీని కలసిన వారిలో కాంగ్రెస్ నాయకుడు మల్లెల నాగేశ్వరావు.ఎస్సీ సెల్ నాయకుడు తొగర శ్రీను తదితరులు పాల్గొన్నారు.

# కూలిపోయిన కాళేశ్వరం నుంచి హైదరాబాద్‌కు నీళ్లు ఎలా ఇస్తావ్..

# సీఎం రేవంత్‌రెడ్డిని నిలదీసిన హరీశ్‌రావు



ఒకవైపు కాళేశ్వరం నీళ్లతో మూసీ పునరుజ్జీవం చేస్తామని చెబుతున్నారని.. మళ్లీ ఇవే నీళ్లను హైదరాబాద్ తాగునీటి వసతి కోసం ఉపయోగిస్తామని ప్రకటిస్తున్నారని హరీశ్‌రావు తెలిపారు. ఇందులో ఏది నిజం అని ప్రశ్నించారు. మీరు చెబుతున్న కాళేశ్వరం ప్రాజెక్ట్ కూలిపోవడం నిజమా? దాని ద్వారా అందిన ప్రతిఫలం నిజమా? అని నిలదీశారు. హుజూరాబాద్ నియోజకవర్గంలో ఆదివారం హరీశ్‌రావు మీడియాతో మాట్లాడుతూ.. గత ప్రభుత్వాల ఘనతను మెచ్చుకొని మెడలో వేసుకోకపోయినా పర్వాలేదు, కానీ అసలు ఏ ఘనత లేదని చెప్పుకోవడమే దుర్మార్గమని మండిపడ్డారు. సగం తెలంగాణకు మంచి నీరులో ఇచ్చేది కాళేశ్వరం ప్రాజెక్టు అని స్పష్టం చేశారు. రేవంత్ అబద్ధాలను ప్రజలు నమ్మే పరిస్థితి లేదని తెలిపారు. కాళేశ్వరం ప్రాజెక్టు కూలిపోయిందని చెబుతున్న రేవంత్ రెడ్డి.. కొండ పోచమ్మ, మల్లన్న సాగర్‌ల నుంచి హైదరాబాద్ నగరానికి 20 టీఎంసీల నీటిని మిషన్ భగీరథ ద్వారా ఇవ్వాలని ఎలా ప్రణాళికలు చేస్తున్నారని ప్రశ్నించారు. దీన్నిబట్టే ప్రాజెక్టులు విఫలమయ్యాయన్న కాంగ్రెస్ నేతల మాటలు అబద్ధమని తేలిపోయాయని అన్నారు. అసలు కాళేశ్వరం ప్రాజెక్టు లేదని, అది కుప్పకూలిందని, లక్ష కోట్ల అవినీతి అని అబద్ధపు ప్రచారం చేసి మీరు సాధించింది ఏంటంటే.. కుప్పకూలిన కాళేశ్వరం ప్రాజెక్టు నీళ్లను మీ మంత్రిగారు మల్లన్న సాగర్ నుంచి, రంగనాయక సాగర్ నుంచి పంట పొలాలకు విడుదల చేశారని తెలిపారు. తెలంగాణలో 1.61 కోట్ల మెట్రిక్ టన్నుల పంట పడితే అది తమ గొప్పతనం అని కాంగ్రెస్ నాయకులు అంటున్నారని హరీశ్‌రావు మండిపడ్డారు. 2014లో తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన నాడు 30 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం పండిస్తే, మేము 141 లక్షల మెట్రిక్ టన్నులకు పెంచామని.. రాష్ట్రాన్ని ధాన్యాగారం చేశామని తెలిపారు. 50 ఏళ్లు కాంగ్రెస్ పార్టీ, 16 ఏళ్లు తెలుగుదేశం పార్టీ పాలనలో ఎందుకని కేవలం 30 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యమే తెలంగాణలో పండిందని ప్రశ్నించారు. ఏ కష్టం చేయకుండా విత్తనం వేయకుండానే అది వృక్షమై ఫలాలను అందించిందా అని నిలదీశారు. తెలంగాణ రికార్డు స్థాయిలో కోటి 60 లక్షల ధాన్యం పండిందని, ఇది కాళేశ్వరం గొప్పతనం కాదని, కాంగ్రెస్ పార్టీ గొప్పతనం అని చెప్పుకోవడం సిగ్గుచేటు అని విమర్శించారు. ఇది ముమ్మాటికీ కేసీఆర్ గొప్పతనం అని స్పష్టం చేశారు. రైతుల సంక్షేమం కోసం కేసీఆర్ గారు అనేక కార్యక్రమాలు చేపట్టారని హరీశ్‌రావు తెలిపారు. రైతుబంధు, రైతు రుణమాఫీ, వ్యవసాయ పనిముట్లు అందించడం, 24 గంటల నాణ్యమైన విద్యుత్తు ఇవ్వడం, చెరువులను రిజర్వాయర్లతో అనుసంధానం చేయడం, మిషన్ కాకతీయ ద్వారా చెరువుల పూడిక తీయడం వంటి ఎన్నో కార్యక్రమాలను చేపట్టారని అన్నారు. ఇలా అనేక కార్యక్రమాలు చేయడం ద్వారా వ్యవసాయాన్ని పండుగగా మార్చారని పేర్కొన్నారు. అందుకనే ఈ రోజు తెలంగాణ దేశానికి అన్నం పెట్టే అన్నపూర్ణగా ఎదిగిందని చెప్పారు. ఇది ఎవరు ఒప్పుకున్నా, ఒప్పుకోకపోయినా, దేశం గుర్తించిన నిజమని స్పష్టం చేశారు. భూమికి బరువయ్యే పంటను పండించామని.. మద్దతు ధర ఇచ్చి పండిన ప్రతి గింజలు కొనుగోలు చేశామని స్పష్టం చేశారు.. ప్రాజెక్టుల కింద తూములు పెట్టని చరిత్ర కాంగ్రెస్‌ది అని హరీశ్‌రావు విమర్శించారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి చేసింది ఏమున్నదని ప్రశ్నించారు. రైతు బంధు ఎగ్గొట్టారని.. రుణమాఫీ ఎగొట్టారని అన్నారు. వరంగల్ డిక్లరేషన్ ఎందుకు అమలు చేయలేదని నిలదీశారు. మహబూబ్ నగర్‌లో రైతు వారోత్సవాలు జరపడంపైనా ఆగ్రహం వ్యక్తం చేశారు. మార్కెట్ లో వడ్లు కొనే పరిస్థితి లేదని అన్నారు. రూ.7500 మద్దతు ధర ఉంటే పత్తి రైతులకు రూ.6500 మాత్రమే లభించిందని అన్నారు. రూ.1600, 1700కే వరి ధాన్యం అమ్ముకుంటున్నారని పేర్కొన్నారు.

# బీసీ ఉద్యోగ ఉపాధ్యాయులకు ప్రమోషన్లలో రిజర్వేషన్లు కల్పించాలి

## -బి సి టి యు రాష్ట్ర అధ్యక్షులు సుంకర శ్రీనివాసరావు



ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి
బీసీలకు ఉద్యోగ, ఉపాధ్యాయుల ప్రమోషన్లలో రిజర్వేషన్లు కల్పించాలని బీసీ ఉపాధ్యాయ సంఘం రాష్ట్ర అధ్యక్షులు సుంకర శ్రీనివాస్ రావు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.బీసీ ఉపాధ్యాయ సంఘం బిసిటియు ఖమ్మం జిల్లా శాఖ ఆధ్వర్యంలో బిసి ఉపాధ్యాయుల ఆత్మీయ సమావేశం ఐఎంఏ ఫంక్షన్ హాల్ లో జిల్లా అధ్యక్షులు రామచంద్ర రావు అధ్యక్షతన జరిగింది.ఈ సందర్భంగా బి సి టి యు రాష్ట్ర అధ్యక్షులు సుంకర శ్రీనివాసరావు మాట్లాడుతూ బీసీ ఉద్యోగ ఉపాధ్యాయులకు ప్రమోషన్లలో రిజర్వేషన్లు కల్పించాల్సిన బాధ్యత ప్రభుత్వాలపై ఉందని,సర్వీస్ లో ఉన్నత విద్య కొరకు రెండు సంవత్సరముల ఆన్ డ్యూటీ ఇవ్వాలని డిమాండ్ చేశారు.బీసీ బాలికలకు రెసిడెన్షియల్ పాఠశాలలు ఏర్పాటు చేసి పూర్తిస్థాయిలో సీట్లు కల్పించాలని,నెల నెల ఉపకార వేతనాలు ఇవ్వాలని,బకాయిపడిన నాలుగు డిఏలను వెంటనే విడుదల చేయాలని కోరారు.పి అర్ సి నివేదికను తెప్పించుకొని వెంటనే అమలుపరచాలని 317 జీవో ప్రకారం బదిలీ అయిన ఉపాధ్యాయులను స్వస్థలాలకు పంపాలని బీసీ జనగణన ప్రకారం బీసీల జనాభా ఎంత ఉంటే దమాషా ప్రకారం అంతే మొత్తంలో రిజర్వేషన్ ఇవ్వాలని ఆయన డిమాండ్ చేశారు.ఈ సమావేశంలో రాష్ట్ర బి సిటియు వర్కింగ్ ప్రెసిడెంట్లు జి. వీరప్ప..,డి. శ్రీకాంత్ , నల్లగొండ జిల్లా అధ్యక్షులు కె శంకర్ గౌడ్.. మేడ్చల్ రంగారెడ్డి జిల్లా అధ్యక్షులు వై. గోపాలకృష్ణ రాష్ట్ర సలహాదారులు అరుణ , నాగమణి , సంగమేశ్వర రావు, ఎస్ శ్రీనివాస్, ఉమామహేశ్వరి, అచ్యుతరావు, ఉప్పలయ్య శంకరయ్య ,కే శంకర్ తదితరులు పాల్గొన్నారు.

# మధిర నుండి దెందుకూరు, చిలుకూరు మీదుగా విజయవాడ కు బస్సు




మధిర ఆర్ సి ప్రజా జ్యోతి
ఆదివారం నుండి దెందుకూరు, చిలుకూరు మీదుగా విజయవాడ కు బస్సు...
మధిర లో ఉ. 08:30 గం. లకు బయలుదేరి దెందుకూరు, చిలుకూరు, వెల్లంకి, పొన్నవరం, కంచికచర్ల మీదుగా విజయవాడ కు ఉ 10:15 గం చేరుకుంటుంది. తిరుగు ప్రయాణంలో సాయంత్రం 06:30 గంటలకి విజయవాడ లో బయలుదేరి,కంచికచర్ల, వెల్లంకి, చిలుకూరు, దెందుకూరు మీదుగా మధిర కు రాత్రి 08:15 గం చేరుకుంటుంది. ఈ నూతన బస్సు సర్వీసును ఆ ప్రాంత ప్రజలు వినియోగించుకోవలసినదిగా మధిర డిపో మేనేజర్ డి శంకర్ రావు తెలియజేసినారు.

# మాలల సింహ గర్జన సభను విజయవంతం చేయాలి



ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి

డిసెంబర్ 1 వ తేదీన సికింద్రాబాద్ లో జరిగే మాలలు సింహగర్జన సభను విజయవంతం చేయాలని ఎస్సీ వర్గీకరణ వ్యతిరేక కమిటీ రాష్ట్ర నాయకులు లింగాల రవికుమార్, మధిర నియోజకవర్గ కన్వీనర్ బందెల ముత్తయ్య కోరారు. ఆదివారం మాల మహానాడు సింహ గర్జన వాల్ పోస్టర్ ని మధిర, బోనకల్ మండలాల్లో ఆవిష్కరించారు. సందర్భంగా వారు మాట్లాడుతూ అనేక సంవత్సరాలుగా మాలలకు అన్ని రంగాల్లో అన్యాయం జరుగుతుందన్నారు. విద్యా, ఉపాధి, ఎస్సీ లోన్స్, ఉద్యోగ తదితర రంగాల్లో మాలలకు జరుగుతున్న అన్యాయాలపై, పాలకుల కుట్రలపై, రాజ్యాంగ రక్షణ కోసం మాలలు చేసే న్యాయమైన పోరాటంలో మాలలు, మాల ఉప కులాలు భాగస్వామ్యులు కావాలని వారు కోరారు. ఎస్సీ వర్గీకరణకు వ్యతిరేకంగా డిసెంబర్ 1 వ తేదీన సికింద్రాబాద్ జింఖానా గ్రౌండ్ లో జరిగే మాలల సింహగర్జన సభకు మధిర నియోజకవర్గం నుండి మాలలు, యువతీ యువకులు, మాల కుల పెద్దలు అత్యధిక సంఖ్యలో తరలి వెళ్లి జయప్రదం చేయాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో మాల జర్నలిస్టుల సంఘం మధిర డివిజన్ కన్వీనర్ కటికల శ్యామ్ మాల మహానాడు నాయకులు వేల్పుల శివ, బుల్లెడ్డు రాజేందర్, గొర్రె మచ్చు రమేష్, పెరుమాళ్ళపల్లి శ్రీనివాసరావు మాల ఉద్యోగుల సంఘం నాయకులు దామల ఆనందరావు, బండి ప్రభుదాసు తదితరులు పాల్గొన్నారు.

# ఎంపీ రఘురాం రెడ్డి ని కలిసిన మాల మహానాడు యూనిట్



ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి

డిసెంబర్ ఒకటో తారీఖున జరగబోయే మాల మహానాడు సింహ గర్జన హలో మాల చలో హైదరాబాద్ కార్యక్రమంలో భాగంగా ఆదివారం ఖమ్మం జిల్లా పార్లమెంట్ సభ్యులు రామ సహాయం రఘురామిరెడ్డి ని కలిసి మాల మహానాడు ఖమ్మం జిల్లా ఎస్సీ వర్గీకరణ పోరాట సమితి జిల్లా అధ్యక్షులు కొట్టే సుధాకర్ మాట్లాడుతూ డిసెంబర్ ఒకటో తారీఖున జరగబోయే సింహగర్జనకు పార్లమెంట్ సభ్యులుగా మీ వంతు సహాయం చేయమని వివరించడం జరిగింది. దీనికిగాను ఎంపీ సానుకూలంగా స్పందిస్తూ మరుసటి రోజున కలవమని చెప్పడం జరిగినది. దీనిలో భాగంగా జిల్లా కో కన్వీనర్ పేరం మల్లయ్య , టౌన్ ఇన్చార్జి కొరివి దయానంద్, కో కన్వీనర్ తలారి రాధాకృష్ణ, జిల్లా ఉపాధ్యక్షులు కుమ్మరి వీరబాబు, గాదరి బాబు, నగర ప్రధాన కార్యదర్శి కొప్పుల లక్ష్మీనరసింహ, నగర నాయకులు ఫిరంగి నరసింహారావు, కొట్టే నరేంద్ర తదితరులు పాల్గొన్నారు.

# సేవ,త్యాగానికి ఆర్యవైశ్యులను ఆదర్శంగా తీసుకోవాలి....ఎంఎల్ఏ మట్టా

సత్తుపల్లి నవంబర్ 24 ప్రజా జ్యోతి .






సేవ, త్యాగ గుణాలకు ఆర్యవైశ్యులను ఆదర్శంగా తీసుకోవాలని సత్తుపల్లి శాసన సభ్యురాలు డాక్టర్ మట్టా రాగమయి దయానంద్ అన్నారు. ఆదివారం కార్తీక మాసాన్ని పురస్కరించుకొని ఆర్యవైశ్య సంఘం,వాసవి క్లబ్ సత్తుపల్లి గ్రేటర్ ఆధ్వర్యంలో మామిడి తోటలో నిర్వహించిన ఆర్యవైశ్య వన సమారాధన కార్యక్రమంలో ఎమ్మెల్యే దంపతులు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మన సంస్కృతి,సాంప్రదాయాలకు తెలియజేసే విధంగా కార్తీక వన సమారాధన కార్యక్రమాలు నిర్వహించడం అభినందనీయమన్నారు. ఆర్యవైశ్యులు ఏ కార్యక్రమం చేసిన కొత్తదనముతో ప్రత్యేకత కలిగి, వినూత్న రీతిలో చేస్తారని, ఆర్యవైశ్యుల ఆశీర్వాదం మా పట్ల ఎప్పటికీ ఇలాగే కొనసాగాలని కోరారు.ఉదయం నుంచే ప్రత్యేక పూజా కార్యక్రమాలు ఉసిరి చెట్టు పూజ సామూహిక వ్రతాలు నిర్వహించారు. ముందుగా మహిళలు పెద్ద సంఖ్యలో చేరుకున్నారు. అందరూ కలిసే వేదిక కావడంతో మహిళలు వారు మొక్కుకున్న వాయనాలను తీర్చుకున్నారు. పువ్వు తాంబూలం,దంపతులు,తాంబూలం,పండు తాంబూలం తదితర వాయినాలు కార్యక్రమాలను విజయవంతంగా తీర్చుకున్నారు. ప్రతిరోజు వ్యాపారాలతో ఉద్యోగాలతో కుటుంబ సమస్యలతో హడావుడిగా సాగే జీవన విధానానికి భిన్నంగా, వనంలో చిన్న పెద్ద తేడా లేకుండా ఆటపాటలతో చిందులు వేసి,సందడి సందడిగా,సరదాగా గడిపారు. ఒకే ఊర్లో జీవనం సాగిస్తున్నప్పటికీ పనుల బిజీ వలన కలువ లేని స్నేహితులు బంధువులు, కలుసుకొని ఆప్యాయంగా పలకరించుకొని, పలు విషయాలు చర్చించుకున్నారు. కార్తీక మాసం హరిహరులకు ఎంతో ప్రీతికరమైన నెల,ఈ మాసంలో వన భోజనాలు ఎంతో ఆరోగ్యకరము పుణ్యఫల ప్రదం అని నమ్మకం. ప్రతి రోజు దినచర్య లో టీవీలు,సెల్ ఫోన్లు, తరగతి గదులకే పరిమితమైన పిల్లలు పంజరంలో చిలకను బయటికి వదిలితే స్వేచ్ఛ లోకంలో ఎలా విహరిస్తుందో ఆ విధంగా స్వేచ్ఛగా తోటలో కలియతిరిగారు. చదువు,వ్యాపారం, ఉద్యోగం నిమిత్తం తల్లిదండ్రులకు దూరంగా ఉంటున్న పిల్లలు వన సమారాధన కార్యక్రమంలో భాగస్వాములు కావాలని దూర ప్రాంతాల నుంచి వచ్చి పాల్గొన్నారు. సహజమైన, స్వచ్ఛమైన గాలిని పీలుస్తూ, ప్రకృతికి స్వాగతం పలుకుతూ, చిందులు వేస్తూ మన సంస్కృతి, సాంప్రదాయాలను గౌరవించి,పాటించారు.చిన్నారుల కొరకు పలు సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించి బహుమతులను అందించారు. అనంతరం అందరూ కలిసి సామూహిక వనభోజనాల కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో , కొత్తూరు ప్రభాకర్ రావు, వందనపు సత్యనారాయణ, సోమిశెట్టి శ్రీధర్,వనమా వాసు, గుండు ఉమామహేశ్వరరావు, మల్లూరు సూర్యనారాయణ,నడిపల్లి లక్ష్మీనారాయణ,గుడిమెట్ల గాంధీ , రతికంటి సత్యనారాయణ, నాని , ,మల్లూరు అంకమరాజు, పోలిశెట్టి శివకుమార్, గంగిశెట్టి జగదీష్, ,చవ్వ సన్నీ , బండారు ఉమామహేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

# వివాహ ప్రపంచం మ్యారేజ్ మధ్యవర్తుల వనసమారాధన

పెనుబల్లి, నవంబర్ 24, (ప్రజాజ్యోతి):



ఆంధ్ర మరియు తెలంగాణ వివాహ ప్రపంచం మధ్యవర్తుల సేవా సమితి వ్యవస్థాపకుల అధ్యక్షులు షేక్ ఫిర్ అహ్మద్, రాబియా ఆధ్వర్యములో రామన్నపాలెం సత్తెమ్మతల్లి ఆలయ ప్రాంగణంలో కార్తీక మాస వనసమారాధన కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో రెండు తెలుగు రాష్ట్రాల మ్యారేజ్ మధ్యవర్తులు పాల్గొని, సత్తెమ్మ తల్లికి బోనాలు సమర్పించి, ఆటపాటలతో మమేకం అయ్యి ఒకరినొకరు పలకరించుకొని కుటుంబ సభ్యుల వలె మ్యారేజ్ మధ్యవర్తి ఎదుర్కొనే ఇబ్బందులు గురించి, మధ్యవర్తి తప్పని సరిగా రిజిస్ట్రేషన్ అయ్యి లైసెన్స్ సభ్యత్వం ఉండాలని పేర్కొన్నారు. ప్రతి మధ్యవర్తి నిజాయితీగా ఐడి కార్డు తో పెళ్లి సంబంధానికి వెళ్లి, బయోడేటా ఫారం పూర్తి చేసి వివాహాలు చేయాలని అధ్యక్షులు అహ్మద్ తెలియపరిచారు. కార్యక్రమములో మల్లెల్లి నాగమల్లేశ్వరరావు, ముత్తయ్య చౌదరి, షేక్ ఆదాం, చిన్ని, కృష్ణుని గంటా సత్యవతి, కృష్ణ, మిద్దె సత్యనారాయణ, నరసింహారావు, కోటేశ్వరావు, సాంబయ్య, జనార్ధన రెడ్డి, షేక్ బాజీ, నాగేశ్వరావు, మాధవి, వెంకటేశ్వరావు తదితరులు పాల్గొన్నారు.

## నేడు వనభోజనానికి విచ్చేయుచున్న

-మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, ఎంపీ రఘురామిరెడ్డి




మధిర ఆర్ సి ప్రజా జ్యోతి

రెడ్డి సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో నేడు జరగనున్న వన సమారాధనకు మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి,ఎంపీ రఘు రామ రెడ్డి, పాలకుర్తి కాంగ్రెస్ ఎమ్మెల్యే బనిగళ్లపాడు ఆడపడుచు యశస్విని రెడ్డి హాజరుకానున్నారు. మధిర సమీపంలోని ఆత్కూరు తునికిపాడు రోడ్లో ఇలాన్ కంపెనీ పక్కన గల మామిడి తోటలో రెడ్డీస్ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన వన సమారాధనకు మంత్రి, ఎంపీ, ఎమ్మెల్యే ముగ్గురు హాజరవుతున్నట్లు మధిర రెడ్డి సంక్షేమ సంఘం వారు తెలిపారు.

## మీ సహకారంతోనే ఉన్నతస్థాయికి



-కుమ్మరుల వనమహోత్సవంలో మంత్రి పొంగులేటి

ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి

ప్రజలందరీ సహకరంతోనే తాను ఉన్నతస్థాయికి ఎదుగుతున్నట్లు తెలంగాణ రెవెన్యూ, గృహనిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి పేర్కొన్నారు. ఖమ్మం నగరంలోని బల్లేపల్లి మూడవ డివిజన్లోని మలీదు జగన్ వారి మామిడితోటలో శ్రీ మొల్లమాంబ కుమ్మర సంఘం ఆధ్వర్యంలో కార్తీక వనమహోరీత్సాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన మంత్రి పొంగులేటి మాట్లాడుతూ... ప్రజల ఆశీస్సులు, దీవెనలతోనే ఇందిరమ్మ ప్రభుత్వం వచ్చిందని పేర్కొన్నారు. ఎన్నికల సమయంలో అన్ని వర్గాల లాగానే కుమ్మర కులస్తులు కూడా ఏకతాటిపై నిలిచి కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడానికి ఎనలేని కృషి చేశారని కొనియాడారు. కుమ్మరుల న్యాయపరమైన సమస్యలన్నింటినీ పరిష్కారిస్తానని హామీ ఇచ్చారు. ఎంపీ రఘురాం రెడ్డి కూడా మంత్రి వెంట ఉన్నారు. ఈ కార్యక్రమంలో సంఘం జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు మొగిలిచర్ల సైదులు, దరిపల్లి చంద్రశేఖర్, గౌరవ అధ్యక్షులు సిలువేరు జనార్ధన్, నాయకులు కోరంపల్లి శ్రీనివాస రావు, చలిగంటి బిక్షమయ్య, దరిపల్లి వీరబాబు, చలిగంటి శ్రీనివాసరావు, మల్లాల రాధాకృష్ణ, ఖమ్మంపాటి రమేష్, దునుకు వేలాద్రి, తిగుళ్ళ వెంకటరమణ, రాజు, సరవయ్య, మహేష్, చందు, హరీష్, శంకర్, వెంకటేశ్వర్లు, వీరబాబు, శ్రీకాంత్, శ్రీనివాసరావు, వెంకటరమణ, వెంకట నారాయణ, వెంకటేశ్వరరావు, బుచ్చి రాములు, చంటి, వెంకటేశ్వర్లు, వీరా శేఖర్, స్వామి తదితరులు పాల్గొన్నారు.

# ఉగాది నాటికి వెలుగుమట్ల అర్బన్ పార్క్ రోడ్డు నిర్మాణ పనులు పూర్తి చేయాలి

- మంత్రి తుమ్మల నాగేశ్వర రావు

-వెలుగుమట్ల అర్బన్ పార్క్ అభివృద్ధికి ప్రతిపాదనలు తయారు చేయాలి

-నగర పాలక సంస్థ ఆదాయం పెంచేందుకు ప్రయత్నించాలి

-వెలుగుమట్ల అర్బన్ పార్క్ రోడ్డు నిర్మాణ పనులకు శంకుస్థాపన చేసిన మంత్రి తుమ్మల





ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి

ఉగాది నాటికి వెలుగుమట్ల అర్బన్ పార్క్ రోడ్డు నిర్మాణ పనులు పూర్తి చేయాలని రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్, సహకార, చేనేత, జౌళి శాఖామాత్యులు తుమ్మల నాగేశ్వర రావు అన్నారు. ఆదివారం మంత్రి, ఖమ్మం నగరపాలక సంస్థ 15 డివిజన్ లో పర్యటించి టి.యు.ఎఫ్.ఐ.డి.సి. నిధులు 2 కోట్ల రూపాయల అంచనా వ్యయంతో చేపట్టిన వెలుగుమట్ల అర్బన్ పార్కు రోడ్డు నిర్మాణ అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేశారు.

ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ, వెలుగుమట్ల అర్బన్ పార్కుకు డబుల్ లైన్ రోడ్డు నిర్మాణం నాణ్యతతో ఉగాది నాటికి పూర్తి చేయాలని సంబంధిత అధికారులకు, ఏజెన్సీలకు సూచించారు. ఖమ్మం జిల్లా వ్యాప్తంగా ప్రజలు అధిక సంఖ్యలో వెలుగుమట్ల అర్బన్ పార్కు కు వచ్చి కొంత సమయం ప్రశాంతంగా గడిపే విధంగా దీనిని అభివృద్ధి చేయాలని, వెలుగుమట్ల అర్బన్ పార్క్ స్థలం ఎక్కడి వరకు ఉందో సర్వే చేసి ప్రహరీ గోడ ఏర్పాటు చేయాలని మంత్రి రెవెన్యూ అధికారులకు సూచించారు. ఖమ్మం నగర సమీప స్థలంలో మనకు అద్భుతమైన వెలుగుమట్ల అర్బన్ పార్క్ ఉండటం మన అదృష్టమని, ఖాళీ స్థలంలో అర్బన్ పార్క్ అభివృద్ధికి చేపట్టాల్సిన చర్యలు, ప్రతిపాదనలు తయారుచేసి అందించాలని మంత్రి ఆదేశించారు. ఖమ్మం మున్సిపల్ కార్పొరేషన్ లో ఎల్.ఆర్.ఎస్. దరఖాస్తులు పూర్తిస్థాయిలో పరిష్కరించి వారి నుంచి ఫీజులు వసూలు చేయాలని, మున్సిపాలిటీకి ఆదాయం సమకూర్చాలని మంత్రి తెలిపారు. నగరంలో పారిశుద్ధ్య పనులు మరింత మెరుగ్గా అమలు చేయాలని అన్నారు. హోర్డింగులు ద్వారా మరింత ఆదాయం సమకూరేలా చర్యలు తీసుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వర్ రావు, డిసిసిబి చైర్మన్ దొండపాటి వెంకటేశ్వర రావు, నగర మేయర్ పునుకొల్లు నీరజ, మునిసిపల్ కమిషనర్ అభిషేక్ అగస్త్య, 15వ డివిజన్ కార్పొరేటర్ రావూరి కరుణ, ప్రజా ప్రతినిధులు, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# ఎల్లప్పుడూ.. అందుబాటులో ఉంటాం

-రెడ్డి సంఘం వన సమారాధనలో రాష్ట్ర మంత్రి పొంగులేటి, ఖమ్మం ఎంపీ రఘురాం రెడ్డి

మధిర ఆర్ సి ప్రజా జ్యోతి



మధిర:ప్రజలందరికీ ఎల్లప్పుడూ.. అందుబాటులో ఉంటామని.. అన్ని ప్రాంతాల అభివృద్ధికి కృషి చేస్తామని రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి, ఖమ్మం ఎంపీ రామ సహాయం రఘురాం రెడ్డి అన్నారు. మధిర తునికపాడు వద్ద మామిడి తోటలో ఆదివారం నిర్వహించిన రెడ్డి సంఘం వారి వనభోజనాలకు వీరు హాజరై.. సహపంక్తి భోజనాలు చేశారు. ఈ సందర్భంగా మంత్రి పొంగులేటి, ఎంపీ రఘురాం రెడ్డి మాట్లాడుతూ.. ఇలాంటి వన సమారాధనలతో అందరిలో ఐక్యత పెరుగుతుందని, ఆరోగ్యకర వాతావరణ%శీ% నెలకొంటుందని అన్నారు. అర్హులందరికీ సంక్షేమ పథకాలు అందేలా.. కాంగ్రెస్ పాలన సాగుతోందని.. అందరికీ అండగా ఉంటామని అభయమిచ్చారు.

డాక్టర్ కోటా రాంబాబు నివాసానికి..

రాష్ట్ర మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి, ఖమ్మం ఎంపీ రామసహాయం రఘురాం రెడ్డి మధిర లోని కాంగ్రెస్ జిల్లా నేత డాక్టర్ కోటా రాంబాబు నివాసానికి వెళ్లారు. అక్కడ తేనీటి విందు స్వీకరించి.. కాంగ్రెస్ పార్టీ శ్రేణులను కలుసుకున్నారు.ఈ కార్యక్రమంలో మంత్రి పొంగులేటి క్యాంపు కార్యాలయ ఇన్ చార్జ్ తుంబూరు దయాకర్ రెడ్డి, కాంగ్రెస్ జిల్లా నాయకులు ముదిరెడ్డి నిరంజన్ రెడ్డి, కొప్పుల చంద్రశేఖర్, రెడ్డి సంఘం బాధ్యులు ఐలూరి వెంకటేశ్వర రెడ్డి, శీలం వెంకటరెడ్డి, బ్రహ్మారెడ్డి, నాగిరెడ్డి, నాయకులు అనంతరెడ్డి, ఉమ్మినేని కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# అద్భుతమైన గెలుపు తో 4 లక్షల మెజారిటీ తో

-నయా ఇందిరమ్మ చేరిసమ్మ తనదే మాట తనదే పేదోడి మానస్సు ఎరిగిన నేతగా

ప్రజా జ్యోతి ఆర్సీ మధిర

ఇక ఎంపీ ప్రియాంక గాంధీ.. ప్రచారకర్త నుంచి పార్లమెంట్ వరకు..



వయనాడ్ లోక్‌సభ స్థానంలో ఘన విజయం సాధించిన కాంగ్రెస్ నాయకురాలు ప్రియాంక గాంధీ వాద్రా తొలిసారి పార్లమెంట్‌లో అడుగుపెట్టబోతున్నారు.

ఇంటర్నెట్ డెస్క్: "ప్రజా ప్రతినిధిగా ఈ ప్రయాణం కొత్తేమో గానీ.. ప్రజల తరపున పోరాటం నాకేం కొత్త కాదు. 30 ఏళ్లుగా నేను గృహిణిని.. నా గొంతు ఎంత పెద్దదో నా భర్తని అడిగితే చెబుతారు. ఇప్పుడు మీకో ఫైటర్ కావాలి.. మీరు అవకాశమిస్తే మీ తరపున గళమెత్తడానికి నా గొంతుక వినిపిస్తా.." కాంగ్రెస్ నాయకురాలు ప్రియాంక గాంధీ వాద్రా ఎన్నికల ప్రచారంలో చెప్పిన ఈ మాటలే వయనాడ్ ప్రజలను ఆకట్టుకున్నాయి. అందుకే వారు ఆమెను అక్కున చేర్చుకున్నారు. ఉప ఎన్నికల్లో భారీ మెజార్టీ కట్టబెట్టి పార్లమెంట్‌కు పంపిస్తున్నారు. రెండు దశాబ్దాల క్రితం గాంధీ-నెహ్రూ కుటుంబం వారసురాలిగా రాజకీయాలకు పరిచయమైన ప్రియాంక.. తొలిసారి ప్రత్యక్ష ఎన్నికల్లో పోటీ చేసి ఘన విజయం సాధించారు. నానమ్మ ఇందిరా గాంధీ పోలికలతో... నేత చీరల్లో ప్రచారకర్తగా మొదలైన ఆమె రాజకీయ ప్రయాణం.. ఎంపీ వరకు ఎలా సాగిందంటే..? చెప్పింది ఒక్క మాటే అయినా.. అది.. 1998 జనవరి 26. తల్లి సోనియా గాంధీతో కలిసి తమిళనాడులోని ఓ ఎన్నికల ప్రచారంలో పాల్గొన్నారు ప్రియాంక. ఆ సభలో ఆమె 'ఎల్లారుం కాంగ్రెసిక్కు ఓట్ పొడుంగల్ (అందరూ కాంగ్రెస్‌కు ఓటెయ్యండి)' అంటూ తమిళంలో చెప్పారు. ఓ రాజకీయ సభలో వేదికపై మాట్లాడటం ఆమెకు అదే తొలిసారి. ఆమె మాట్లాడింది ఒకే ఒక్క వాక్యమైనా.. నాటి ప్రచారంలో సోనియా కంటే ఎక్కువ దృష్టిని ఆకర్షించారు ప్రియాంక. అప్పటికి రాజకీయాల్లోకి అడుగుపెట్టకపోయినా తల్లి సోనియాకు అడుగడుగునా అండగా ఉంటూ వచ్చారు. ఆమెకు అడ్వైజర్‌గా ఉంటూ తల్లికి రాజకీయ ప్రసంగాల్లో సాయం చేశారు. రాజకీయ ప్రయాణం మొదలైందిలా.. సరిగ్గా రెండు దశాబ్దాల క్రితం 2004లో ప్రియాంక తొలిసారి రాజకీయాల్లోకి అడుగుపెట్టారు. క్రియాశీల రాజకీయాల్లో ఉండకపోయినా.. ఆ ఏడాది జరిగిన సార్వత్రిక ఎన్నికల్లో తల్లి సోనియా, సోదరుడు రాహుల్ గాంధీ తరపున ప్రచారంలో చురుగ్గా పాల్గొన్నారు. ఉత్తరప్రదేశ్ వెలుపలా కొన్ని చోట్ల ర్యాలీల్లో కన్పించారు. అయితే, ఆమె క్రియాశీల రాజకీయాల్లోకి అడుగుపెట్టింది మాత్రం 2019లోనే..! ఈ ఏడాది జనవరిలో ఆమె ఉత్తరప్రదేశ్ తూర్పు విభాగానికి కాంగ్రెస్ జనరల్ సెక్రటరీగా నియమితులయ్యారు. ఆ మరుసటి ఏడాది మొత్తం యూపీకి కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శిగా బాధ్యతలు అందుకున్నారు. పార్టీ అధ్యక్ష పీఠాన్ని కాదని..2019 సార్వత్రిక ఎన్నికల్లో కాంగ్రెస్ ఘోర వైఫల్యానికి బాధ్యత వహిస్తూ పార్టీ అధ్యక్ష పదవి నుంచి రాహుల్ గాంధీ వైదొలిగారు. ఆ సమయంలో ప్రియాంక ఆ బాధ్యతలు చేపట్టాలని కాంగ్రెస్‌లో డిమాండ్లు వినిపించాయి. సీనియర్ నేతలు కూడా ఒక దశలో ఆమె వైపు మొగ్గుచూపారు. కానీ, ప్రియాంక దాన్ని సున్నితంగా తిరస్కరించారు. ఆ తర్వాత 2022లో యూపీ అసెంబ్లీ ఎన్నికల ప్రచార బాధ్యతలను భుజానెత్తుకున్నారు. రాష్ట్రమంతటా తిరిగి ప్రజల దృష్టిని ఆకర్షించారు. ఆ ఎన్నికల్లో కాంగ్రెస్ ఘోరంగా ఓడిపోయినప్పటికీ.. ప్రియాంక ప్రచారం మాత్రం మెప్పించింది. ఆ విజయంతో దేశం దృష్టిని ఆకర్షించి.. యూపీలో కాంగ్రెస్ ఓటమి తర్వాత 2022 చివర్లో జరిగిన హిమాచల్ అసెంబ్లీ ఎన్నికలతో ప్రియాంక యావత్ దృష్టిని ఆకర్షించారు. ఆ ఎన్నికల్లో తెరవెనుక ఆమె అన్నీ తానై పార్టీని నడిపించి విజయాన్నిందించారు. అప్పటి నుంచి పార్టీలో కీలక ప్రచారకర్తగా మారిపోయారు. ఆ తర్వాత జరిగిన పలు రాష్ట్రాల అసెంబ్లీ ఎన్నికల ప్రచారాల్లోనూ చురుగ్గా పాల్గొని పార్టీ గెలుపులో కీలక పాత్ర పోషించారు. 2024 సార్వత్రిక ఎన్నికలకు ముందు తల్లి సోనియా ప్రత్యక్ష ఎన్నికల నుంచి వైదొలుగుతున్నట్లు ప్రకటించారు. దీంతో రాయ్‌బరేలీ నుంచి సోనియా ప్రత్యక్ష ఎన్నికల అరంగేట్రం చేస్తారని జోరుగా ప్రచారం జరిగింది. అనూహ్యంగా అక్కడి నుంచి రాహుల్ బరిలోకి దిగారు. లోక్‌సభ ఎన్నికల్లో విస్తృత ప్రచారం కోసమే అప్పట్లో ప్రియాంక పోటీకి దూరంగా ఉన్నారు. **అన్న రికార్డ్‌ను దాటి.. అఖండ మెజార్టీతో అరంగేట్రం..** ఈ ఏడాది జరిగిన సార్వత్రిక ఎన్నికల్లో రెండు చోట్ల నుంచి విజయం సాధించిన రాహుల్.. ఆ తర్వాత వయనాడ్ వదులుకున్నారు. దీంతో ఉప ఎన్నిక అనివార్యమవగా.. ప్రియాంక గాంధీ పోటీ చేశారు. ప్రచారంలో తన మార్క్‌తో దూసుకెళ్లారు. 'ఆమె స్థానికేతరురాలు' అంటూ ప్రత్యర్థులు చేసిన విమర్శలకు.. 'ప్రజలు గెంటేసే వరకు వెళ్లిపోను' అంటూ ఘాటుగా బదులిచ్చారు. మహిళ, యువత సమస్యలను ప్రధానంగా ఎత్తిచూపుతూ ఓటర్ల దృష్టిని ఆకర్షించారు. తాజాగా వెలువడిన ఫలితాల్లో భారీ మెజార్టీతో విజయం సాధించారు. ఈ ఏడాది జరిగిన సార్వత్రిక ఎన్నికల్లో ఈ స్థానంలో తన సోదరుడు రాహుల్ గాంధీ సాధించిన 3.64లక్షల ఓట్ల మెజార్టీని ప్రియాంక (3.82లక్షల ఓట్ల పైచిలుకు) దాటేశారు. **నానమ్మ ఇందిరలాగే..** 'నా తల్లిలాగే ప్రియాంక కూడా దృఢ సంకల్పం కలిగిన వ్యక్తి' అని ఆమె తండ్రి, దివంగత ప్రధాని రాజీవ్ గాంధీ గతంలో ఓ ఇంటర్వ్యూలో చెప్పారు. ఆ మాటలను నిజం చేస్తూ ఆహార్యంలోనూ, ఆచరణలోనూ ప్రియాంక ఎక్కువగా తన నానమ్మ ఇందిరా గాంధీలా ఉండటానికే ఇష్టపడతారు. పోలికలూ, ఆహార్యంతోపాటు వాగ్ధాటిలోనూ ఆమె ఇందిరమ్మ వారసురాలే అని నిరూపించుకున్నారు.

# అలరించిన ఆర్యవైశ్య వన సమారాధన





-ఉసిరి చెట్టుకు ప్రత్యేక పూజలు, దీపారాధనలు

పాలేరు నవంబర్24 ప్రజా జ్యోతి

మండల ఆర్యవైశ్య క్లబ్ ఆధ్వర్యంలో ఆదివారం కార్తీక వన సమారాధన జన రంజకంగా నిర్వహించారు. సుమారు వెయ్యి మంది ఆర్యవైశ్యులు గురవాయి గూడెం ఎక్స్ రోడ్డు ఎదురుగా కొలిచలం రవితేజ మామిడి తోట లో ఏర్పాటు చేసిన వనసమారాధనలో పాల్గొనగా ఉదయం నుంచి సాయంత్రం వరకూ చిన్నారుల ఆటలు పాటలు ఉత్సాహంగా ఉల్లాసంగా గడిపారు. మధ్యాహ్నం 12:30 గంటల నుండి వనసమారాధన కార్యక్రమం జరిగింది. ఆర్యవైశ్య కులస్తులు వివిధ రంగాల్లో ప్రతిభ కనబరిచిన వారిని ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఆర్యవైశ్య మండల ప్రెసిడెంట్ వేముల శ్రీనివాస మాట్లాడుతూ కార్తీక వన సమారాధనను ప్రతి ఏడాది మన మండలంలో ఈ విధంగా నిర్వహించడం చాలా సంతోషమనిఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో మండల ఆర్యవైశ్య ప్రెసిడెంట్ వేముల శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శి ఓలేటి కోటేశ్వరరావు, ట్రెజరీ దేవరశెట్టి నరసింహారావు, ఉపాధ్యక్షులు అర్వపల్లి రామకృష్ణ,ఆర్యవైశ్య సభ్యులు రేపాల శ్యాంసుందర్, రేపాల శ్రీనివాస్, బోనగిరి రాజేంద్రప్రసాద్, శిరంగి వెంకటేశ్వర్లు( వంశీ కిరణం చోడవరపు కృష్ణారావు, తాప్సీ వెంకటేశ్వర్లు, అర్వపల్లి సత్యనారాయణ(నేలపట్ల )భూర్లే వేలాద్రి నరసింహారావు, ఎడవెల్లి శ్రీనివాసరావు, ఎడవెల్లి కిరణ్, వంకాయల జనార్ధన్ తో పాటు పెద్ద సంఖ్యలోఆర్య వైశ్య కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

# నేడే ప్రజా పాలన ప్రజా విజయోత్సవాల కార్యక్రమం

- జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్



మధిర ఆర్సి ప్రజా జ్యోతి

నేడు మధిర పట్టణములో ప్రజా పాలన ప్రజా విజయోత్సవాల కార్యక్రమం చేపడుతున్నట్లు జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. ప్రజా ప్రభుత్వం ఏర్పడి సంవత్సర కాలం పూర్తవుతున్న నేపథ్యంలో ప్రజాపాలన ప్రజా విజయోత్సవ కార్యక్రమాలను రాష్ట్ర ప్రభుత్వం ఘనంగా నిర్వహిస్తుందని, ఇందులో భాగంగా నేడు మధిర పట్టణం మునిసిపల్ రోడ్ లోని వర్తక సంఘ భవనంలో జయ జయహే ప్రజా పాలన కార్యక్రమం చేపడుతున్నట్లు ఆయన అన్నారు. కార్యక్రమంలో తెలంగాణ సంగీత, నాటక అకాడమీ చైర్ పర్సన్ ప్రొ. ఆలేఖ్య పుంజాలా చే సాంస్కృతిక కార్యక్రమాలు సాయంత్రం 6 గంటల నుండి నిర్వహించనున్నట్లు, ప్రజలు పెద్ద ఎత్తున ఈ కార్యక్రమంలో పాల్గొని విజయవంతం చేయాలని జిల్లా కలెక్టర్ ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

# రాజధాని లో ఒక దగ్గరికి చేరిన కేశ్వాపురం గ్రామస్తులు



పాలేరు నవంబర్24 ప్రజా జ్యోతి

కూసుమంచి మండలం కేశవపురం గ్రామంకు చెందిన గ్రామస్తులంతా ఆదివారం ఒక దగ్గరికి చేరి తమ కుటుంబం, తమ గ్రామంకు సంబందించిన అనేక అనుభవాలను పంచుకున్నారు. కేశ్వాపురం లో పుట్టినప్పటికీ హైదరాబాద్ లో నివస్తున్న సుమారు 75 కుటుంబాలు ఒక చోటికి చేరటం విశేషం. హైదరాబాద్ లో వివిధ రంగాలలో ఉన్నతులుగా వారు అందరూ హైదరాబాద్ లోని ఆదిబట్ల సమీపంలో ఒక చోట చేరి భవిష్యత్తులో సమాజానికి, తమ గ్రామ అభివృద్ధికి ఏమి చేయాలి అనే దానిపై చర్చించారు. భవిష్యత్ లో కూడా ఇలాగే అందరం కలిసి వుండాలని నిర్ణయించుకున్నారు.

# ఘనంగా విశ్వబ్రాహ్మణ వన సమారాధన

-తుమ్మలే మా దైవం అంటున్న విశ్వబ్రాహ్మణ కాలనీవాసులు

కల్లూరు నవంబర్ 24(ప్రజా జ్యోతి):

మండల పరిధిలో ఉన్న విశ్వబ్రాహ్మణులందరినీ కంభంపాటి పుల్లాచారి,పురుషోత్తమాచారి ఏకతాటి పైకి తీసుకొచ్చి కార్తీక మాసం సందర్భంగా వన సమారాధన కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించుకున్నారు.ఆదివారం మండలంలో ఉన్న విశ్వబ్రాహ్మణులందరు కలసి నిర్వహించుకున్న వనసమారాధనలో ఒకరినొకరు పలకరించుకుంటూ పిల్లలతో,బంధు వర్గంతో ఎంతో సంతోషంగా గడిపారు.ఈ సందర్భంగా మాజీ వార్డు సభ్యులు కాంగ్రెస్ నాయకులు పుల్లాచారి మాట్లాడుతూ విశ్వబ్రాహ్మణులంతా కలుసుకోవడం నాకెంతో ఆనందంగా ఉందని వారు సంతోషాన్ని వ్యక్తం చేశారు.ఎటువంటి సమస్యలున్నా తుమ్మల దృష్టికి తీసుకెళ్లి సమస్యను పరిష్కరించడానికి నా వంతు ప్రయత్నం చేస్తానని హామీ ఇచ్చారు.గతంలో మనల్ని గుర్తించిన ఘనత తుమ్మలకు దక్కాలని అన్నారు.తుమ్మల ఎక్సైజ్ శాఖ మంత్రిగా ఉన్న సమయంలో మనకి ఏడు ఎకరాల 4 గుంటల స్థలం,ఇళ్ళు మంజూరు చేసి 2020-21లో పట్టాలు ఇచ్చిన విషయాన్ని గుర్తు చేశారు.ఆ సమయంలో తుమ్మల నగర్ గా పేరు పెట్టాలని అన్నప్పుడు మీ దైవం వీరబ్రహ్మేంద్రుడు కాబట్టి వీరబ్రహ్మేంద్ర నగర్ అనే పేరు పెట్టుకుంటే బాగుంటుందని ఆయనే స్వయంగా మన కాలనీకి పేరు పెట్టారని అటువంటి నాయకుడు మన గుండెల్లో చిరస్థాయిగా నిలిచిపోయే విధంగా గూడు నీడ ఏర్పాటు చేయడం మనం ఎంతో సంతోషించాల్సిన విషయం అని మన దైవం వీరబ్రహ్మేంద్రుడుతో పాటు తుమ్మల కూడా మన దైవమే అని చెప్పుకోవడంలో తప్పు లేదన్నారు.ముమ్ముందు మీ అందరి సహకారంతో కలిసికట్టుగా ఉండి మన సంఘానికి కావలసిన అవసరాల్ని గుర్తు చేసి ఆయన సేవలను ఉపయోగించుకోవడానికి నేను వెళ్లవేల పని





చేస్తానని తెలియజేశారు.ఈ సందర్భంగా వన సమారాధన కార్యక్రమానికి సహకరించిన ప్రతి ఒక్కరిని శాలువాలతో ఘనంగా సన్మానించారు.ఈ కార్యక్రమంలో కంభంపాటి పుల్లాచారి రామడుగు పురుషోత్తమాచారి వెల్లంకి సూర్యం ముచ్చర్ల శివాజీ,పోతుగంటి తిరుమల చారి బ్రహ్మం,అర్జున చారి,గంటల వీరభద్రాచారి, ఎల్లగందుల రామాచారి తదితరులు పాల్గొన్నారు.

# ప్రజా శ్రేయస్సే లక్ష్యంగా అలుపెరగని పోరాట యోధుడు

- మాజీ సర్పంచ్ పోలే పొంగు సంజీవులు మృతి

-మృతి తరువాత కూడా ప్రజలకు ఉపయోగపడాలి అన్న ధ్యేయంతో అవయవదానం

- శోకసముద్రంలో సుబ్లేడ్ గ్రామ , మండల ప్రజలు

తిరుమలాయపాలెం, నవంబర్ 24, ప్రజా జ్యోతి :



ప్రజా శ్రేయస్సే లక్ష్యంగా అలుపెరగని పోరాట యోధుడు సుబ్లేడ్ గ్రామ మాజీ సర్పంచ్ పోలే పొంగు సంజీవులు మృతి వార్త విని సుబ్లేడు గ్రామ ప్రజలు శోకసముద్రంలో మునిగిపోయారు మరణిస్తూ కూడా నా దేహం ప్రజలకే ఉపయోగపడాలని అవయవ దానం చేసిన మానవతామూర్తి పోలే పొంగు సంజీవులు అని గ్రామ మండల ప్రజలు శోకసముద్రంలో మునిగిపోయారు. మానవ జీవితంలో జీవన మరణాలు సహజమైన కొందరి మరణం ఎన్నో హృదయాలను కల్చివేస్తుంది ఆయన జీవన పయనం లో ఎన్నో ఒడిదుడుకులు ఎదుర్కొని కులమతాలకు అతీతంగా ఎంతోమంది ప్రేమ అభిమానాలను సంపాదించిన సుబ్లేడు గ్రామానికి చెందిన మాజీ సర్పంచ్ పోలే పొంగు సంజీవులు 57 అకాల మృతి చెందాడు కుటుంబ సభ్యులు తెలిపిన వివరాలు ప్రకారం సంజీవులు గత 20 తేదీ బుధవారం రోజున ఖమ్మం వెళ్లి వస్తుండగా తిరుమలాయపాలెం పెట్రోల్ బంక్ వద్ద రాత్రి 8:30 గంటల సమయంలో రోడ్డు ప్రమాదంలో తీవ్ర గాయాలు కాగా అపస్మారక స్థితిలో ఉన్న సంజీవులను స్థానికులు చికిత్స నిమిత్తం ఖమ్మం కిమ్స్ హాస్పిటల్ కి తరలించగా అక్కడ వైద్యులు పరీక్షించి శస్త్ర చికిత్స నిర్వహించారు. మెరుగైన వైద్యం కోసం హైదరాబాద్ తరలించగా చికిత్స పొందుతూ ఆదివారం ఉదయం తుది శ్వాస విడిచాడు పోలేపొంగు సంజీవులు కాంగ్రెస్ పార్టీకి ఎంతో అంకితభావంతో పార్టీ ఎదుగుదలకు అదే గ్రామానికి చెందిన రామసహాయం నరేష్ రెడ్డితో ఆయన రాజకీయ జీవితం నడిచింది మొదట ఎంపీటీసీగా సర్పంచ్ గా పోటీ చేయగా స్వల్ప ఓట్ల తేడాతో ఓటమి చూడగా 2019 లో జరిగిన గ్రామపంచాయతీ ఎన్నికల్లో సంజీవులు విజయం సాధించారు. అప్పటినుండి గ్రామంలో ఎన్నో అభివృద్ధి పనులను చేపట్టారు ఎంతోమంది ప్రేమ అభిమానాలను సంపాదించుకున్న సంజీవులు కుటుంబ నేపథ్యం ఒక ఆదర్శ కుటుంబం దళిత కుటుంబంలో పుట్టి గ్రామంలో, మండలంలో కులమతాలకు అతీతంగా ఆయన స్నేహంగా ప్రేమగా అందరితో కలివిడిగా ఉండేవారు. విధి ఆయన జీవితాన్ని ఇంతగా పరీక్షించింది ఆరు సంవత్సరాల క్రితం నవంబర్ నెలలో సంజీవులు భార్య వెంకటమ్మ అనారోగ్యంతో మృతి చెందగా అదే నెలలో సంజీవులు రోడ్డు ప్రమాదాలు మృతి చెందటం ఎంతో మంది హృదయాలను కల్చివేసింది సంజీవులు కి ఇద్దరు కుమారులు పెద్ద కుమారుడు రాజీవ్, చిన్న కుమారుడు సాయి ఇటీవలనే పెద్ద కుమారుడి వివాహం ఎంతో ఘనంగా నిర్వహించారు. సంజీవులు మృతితో గ్రామంలో విషాదఛాయలు అకున్నాయి సంజీవులు మృతదేహంపై స్థానిక నాయకులు రామసాయం నరేష్ రెడ్డి పూలమాల వేసి నివాళు లర్పించారు. నివాళులు అర్పించిన వారిలో మాజీ ఎంపీపీ బోడ మంగీలాల్ నాయక్, మాజీ సర్పంచులు వంచర్ల సత్యనారాయణ రెడ్డి, మాజీ రైతు బంధు కన్వీనర్ మధు, స్థానిక సుబ్లేడు డాక్టర్ వసుంధర, ఎంతోమంది రాజకీయ నాయకులు పార్టీలకు అతీతంగా ఆయనకు ఘనంగా నివాళు లర్పించారు. మొదట ఆయన మృతదేహం వాహనం ముందు సుబ్లేడ్ గ్రామానికి చెందిన యువకులు భారీ బైక్ ర్యాలీ నిర్వహించారు, అనంతరం గ్రామంలో వేలాది మంది అభిమానుల మధ్య అంత్యక్రియలు జరిగాయి.